# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 6 సెప్టెంబర్ 2025




# నేలకొండపల్లిలో కుక్కల బెడద

## ఇలాంటివన్నీ మామూలే అన్నట్లుగా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

**పాలేరు: సెప్టెంబర్ 5.( నినాదం) :** నేలకొండపల్లిలో కుక్క కాటుకు గురయ్యి ఆసుపత్రి పాలవండి అన్నట్లు, గా అధికారులు తీరు,మీరు ఎన్ని వార్తలు రాసిన మేము పట్టించుకోము నేలకొండపల్లి పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం. నేలకొండపల్లిలో ఏ వీధిన చూసినా ఏ రోడ్డు చూసినా వీధి కుక్కలే ప్రజలు అధికారులకు ఈ విషయం గురించి ఎన్నిసార్లు చెప్పినా, ఎన్ని అర్జీలు ఇచ్చి విన్నుత పత్రాలు రాసిచ్చిన,నో రెస్పాన్స్ వాహనా దారులును వెంటాడి దాడి చేస్తున్న వీధి కుక్కలు. కుక్కకాటు గురవుతున్న ప్రజలు బడికి వెళ్లే చిన్నారులు కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు.మరి విపరీతంగా రెచ్చిపోతున్న వీధి కుక్కలు నిత్యము ఏదో ఒక చోట చిన్నారులపై అలాగే రోడ్డున వెళ్లే వారిపై వీధి కుక్కల స్వైరవిహారం చేస్తున్నాయి.వీధి కుక్కల బెడదను నివారించేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని కాలనీవాసులు వాహనాదారులు నిరసించి పోతున్నారు.ఏదైనా వీధిలోకి వెళ్లాలంటే భయం గుప్పెట్లో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. అని కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వీధిలో ప్రతి ప్రధాన రహదారిలో కుక్కల సంచారం ఈమధ్య మితిమీరింది.ఎస్సీ బీసీ కాలనీ బ్రాహ్మణ బజార్ మెయిన్ రోడ్డు కూసుమంచి ఎన్ఎస్పి కెనాల్ బోదుల బండ రోడ్డు మరియు ఇతర వీధుల్లో ఎక్కువగా వీధి కుక్కలు సంచరిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారులలో ఉదయం పనికి వెళ్లే వ్యక్తులపై అలాగే స్కూలుకు వెళ్లే చిన్నారులపై చాలాసార్లు కుక్కలు వారిని దాడి చేసిన అధికారులు ఎటువంటి స్పందన లేకుండా ప్రవరిస్తున్నారు. స్కూల్ టైం లో గౌతమి ప్రైవేట్ స్కూలు మరియు ప్రభుత్వ



పాఠశాల ముందు మైదానంలో ఆడుకుంటున్న పిల్లలను వీధి కుక్కలు కొట్లాడుకుంటూ గుంపులు గుంపులుగా వచ్చి విద్యార్థుల మీద పడి దాడి చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి.ఆయన కూడా పంచాయతీ అధికారులు ఎన్నో ఘటనలు జరిగిన ఏ మాత్రం,పట్టించుకోకపోవడం,గమనార్థం వీధి కుక్కలు ఇంటి ముందర ఆడుకుంటున్న పిల్లలను అలాగే బైక్ మీద వెళ్లేవారిని ఏమాత్రం వదలటం లేదు. సాయంత్రం ఏడు అయితే చాలు ఎక్కడైనా బయటికి వెళ్లాలన్న భయంకరంగా మారింది.ప్రజలు ఈ కుక్కకాటుకు సంబంధించి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఎన్ని అర్జీలు రాసిచ్చిన సరే చేస్తాం, చూస్తామంటూ మాకెందుకులే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కుక్కలు ఎక్కువగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ముందు హోటల్ దేవాలయాలు కిరాణా షాపులు చికెన్ షాపులు హాస్టల్స్ మరియు ఇతర షాపుల ముందు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయని,ఏదైనా తీసుకోవటానికి బజారుకు వెళ్లాలన్న భయాందోళనకు గురవుతున్నామని వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారుల నిర్లక్ష్యం వివరించకుండా స్పందించి ప్రజలు చిన్నపిల్లలు కుక్క కాటుకు గురి అవకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# భక్తిశ్రద్ధలతో గణేశ్వరుడిని పూజించాలి



**మహేశ్వరం సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్) :** చంద్రయాన్న గుట్ట నియోజకవర్గం డివిజన్ పరిధిలోని బాల మండలి ఉత్సవాల సమితి చంద్రయన్న గుట్ట ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చంద్రాయన గుట్ట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుర్కి రాజేంద్రకుమార్ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని వారు కుటుంబ సమేతంగా హాజరు అయ్యి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి లడ్డు వేలం పాటలో భక్తులు కడారి సందీప్ ఆయన కుమారుడు కడారి దేవన్ ప్రియాంక రూ.45500 వేల కు దక్కించుకున్నారు. గణేష్ లడ్డూ దక్కించుకున్న దంపతులకు శాలువతో ఘనంగా సత్కరిస్తూ, లడ్డు ప్రసాదంతో వినాయకుడి మండపం నుండి అతని నివాసం వరకు డప్పు వాయిద్యాల నడమ ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆ దేవదేవుడు గణనాథుని లడ్డు ప్రసాదం దక్కించుకోవడం చాలా సంతోషకారంగా వుందని అలాగే ఆ గణనాథుడి దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యలతో, వుండేలా దీవించమని స్వామి వారిని వెడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దలు ప్రధానార్చకులు అభిమానులు పోలీసు సిబ్బందులు బంధువులు మిత్రులు, స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**మహేశ్వరం సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన అధ్యాపకులను అభినందించిన జయశంకర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకులను ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అభినందించారు. హైదరాబాద్ నగరంలోని శిల్పకళా వేదికలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. విశ్వవిద్యాలయం నుంచి అవార్డు పొందిన వారిలో డాక్టర్. జె. హేమంత్ కుమార్, డాక్టర్.వై. ప్రవీణ్ కుమార్, డాక్టర్. వి. హేమలత, డాక్టర్. జె .రాజేందర్ డాక్టర్. జె. సాయి ప్రసాద్ ఉన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రి స్వయంగా పాల్గొన్న ఈ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధ్యాపకులు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు స్వీకరించడం అభినందనీయమని ఉపకులపతి ప్రొఫెసర్ జానయ్య అన్నారు.

# ప్రీప్రైమరీ టీచర్ల నియామకంతో ఐసిడిఎస్ నిర్వీర్యానికి ప్రభుత్వాల గన్నాగం

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య

**కొడంగల్, సెప్టెంబర్,05(నినాదం) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రీ ప్రైమరీ విద్య పేరుతో ప్రీప్రైమరీ టీచర్ల నియామకానికి దరఖాస్తులు స్వీకరించడం సరికాదని దీంతో ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వాలు పన్నాగం పన్నుతున్నాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య అన్నారు. శుక్రవారం కొడంగల్ లోని కడ కార్యాలయం ముందు అంగన్వాడి టీచర్లు, ఆయా లతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఐసిడిఎస్ బాధ్యత వహించేదని ఇప్పుడు తీసుకొస్తున్న జాతీయ విద్యా విధానం ఎన్ ఈపీ లోకి రాష్ట్ర ప్రభుత్వం మార్చిందన్నారు. ఈ విద్యా విధానం అమలు చేస్తున్న సందర్భంలో సంబంధం ఉన్న అంగన్వాడీ టీచర్స్, కార్మిక సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు కూడా జరపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు, ప్రీ ప్రైమరీ విద్యను ప్రభుత్వ పాఠశాలలో కాకుండా, అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని, విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు



ఇవ్వాలన్నారు, విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని వీరికి అదనంగా చెల్లించాలన్నారు,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన నిర్ణయం సరైందికాదన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలు తెలంగాణ భావితరాల అభివృద్ధికి ఆటంకంగా మారుతుందన్నారు, ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐసిడిఎస్ ని నిర్వీర్యం చేయడం సరైంది కాదన్నారు, నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించిందని ఇది ఐసిడిఎస్, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధంగా ఉందన్నారు, ప్రభుత్వ విద్యా స్థానంలో కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ వేస్తుందన్నారు, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రమాదకరమైన చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని, ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని అనేకమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించామని పరిష్కారం చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు, ప్రీ ప్రైమరీ ద్వారా రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా పేద ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందన్నారు, ఐదు సంవత్సరాల లోపు వయసున్న పిల్లలందరినీ ప్రీ ప్రైమరీ పాఠశాలలో నమోదు చేసుకోవాలని ప్రభుత్వం సూచించడంతో అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు మొత్తం ఖాళీ అవుతారన్నారు, పౌష్టికాహారం పంపిణీ కోసం మొబైల్ అంగన్వాడి సెంటర్లను ఇప్పటికే తీసుకువచ్చిందన్నారు, గతంలో నగదు బదిలీ , ప్యాకెట్ ఫుడ్ పేరుతో ఐసిడిఎస్ ను వదిలించుకోవాలని అనేక ప్రయత్నాలు చేశారన్నారు, ఇప్పుడు కొత్త రూపంలో ఐసిడిఎస్ ను వదిలించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేయటం సరైనది కాదన్నారు, ఐసిడిఎస్ 50 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందించే విషయంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక మన్ననలు ఈ సంస్థ పొందిందన్నారు, ఐసిడిఎస్ కు సంబంధంలేని బిఎల్ఓ పనులను రద్దు చేయాలన్నారు, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుకన్య, అరుణ, జీవనజ్యోతి, నర్సింగమ్మ, పద్మ, చంద్రకళ, యాదమ్మ, విజయలక్ష్మి,లతోపాటు నాలుగు మండలాల అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## తెలంగాణాలో అతిపెద్ద గిరిజన

# తెగ బంజారాల జోలికి వస్తే ఖబర్దార్



**మహేశ్వరం సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్) :** గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు నడిగడ్డ తండా భూక్యా అల్వర్ స్వామి నాయక్... తెలంగాణా రాష్ట్రంలో అన్నా తమ్ముల వలె కలిసి ఉన్న గిరిజన తెగల మధ్య కొంతమంది తమ రాజకీయ లబ్ది కోసం తెల్లం వెంకట్రావు, స్వయం బాబురావు ఎస్టీ లోనుంచి బంజారాలను తీసివేయాలని అనుచిత వాక్యాలు చేస్తున్నారు రాజ్యాంగ బద్దంగా మమ్మల్ని ఎస్టిలో చేర్చారు కానీ వీరి స్వార్ధ ప్రయోజనాలకోసం గిరిజన తెగలో చిచ్చు పెడుతున్నారు గిరిజన తెగలలో అతిపెద్ద తెగ బంజారాలు మాజోలికి వస్తే కాలి బూడిద అయిపోతారు అదేవిధంగా తెలంగాణా లో ఉన్నా అన్నీ రాజకీయ పార్టీలకు హెచ్చరిస్తున్నాము గిరిజనుల మధ్య చిచ్చు పెట్టడానికి చూస్తున్న వారికి పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలి అలాగే వారిని ఏ పార్టీలో చేర్చుకోకూడదు అని హెచ్చరిస్తున్నాము మేము పార్టీలకు అతితంగా ఒక్కటై ఒక ప్రళయం సృష్టించబోతున్నాము జాగర్త అని హెచ్చరించారు.. ఈ కార్యక్రమం లో హనుమంతు నాయక్, సీతారాం నాయక్, గోపి నాయక్, కృష్ణ నాయక్, మురళి నాయక్, జితేందర్ నాయక్, సచిన్ నాయక్, లక్ష్మన్ నాయక్,శ్రీను నాయక్ ముఖ్య అతిథిగా విష్ణు నాయక్, గోపి నాయక్ నడిగడ్డ తండా యూత్ తదితరులు పాల్గొన్నారు జై సెవాలాల్.. జై బంజారా బంజారాల ఐక్యత వర్ధిల్లాలి...

# గణేషుని సన్నిధిలో సాయి గణేష్ కాలనీ వాసులు

### అన్నదానం నిర్వహించిన గణేష్ నగర్ కాలనీ సంఘం

**జవహర్ నగర్ సెప్టెంబర్ 5 (నినాదం):** సమాజంలోని పౌరులు సన్మార్గం వలంబించాలంటే భక్తి మార్గంలో పయనించాలని తద్వారా పౌరుల సత్ప్రవర్తన పెద్దలపట్ల గౌరవం సమాజం పట్ల అవగాహన కలుగుతుందని సాయి గణేష్ కాలనీ ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షుడు జింక నాగులు పేర్కొన్నారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జింక నాగుల ఆధ్వర్యంలో గణనాథుని మండపం దగ్గర మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



సాయి గణేష్ కాలనీ ముదిరాజ్ సంఘం గౌరవాధ్యక్షులు జింక నాగులు హాజరై మాట్లాడుతూ, ఆదిదేవుడు వక్రతుండుడు కన్నెమూల మహాగణపతి గణపయ్య దీవెనలు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని తద్వారా ఆ దేవదేవుని ఆశీస్సులతో కార్పొరేషన్ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. దైవత్వానికి పుణ్య కార్యాలే ప్రతీక అని దైవత్వానికి మించిన సత్కార్యాలు ప్రగతికి తార్కాణాలను తెలిపారు. దైవమే అన్నింటికీ మూలమణి దైవత్వం ద్వారా మంచి సమాజాన్ని రూపుదిద్ద వచ్చునని పేర్కొన్నారు. అనంతరం సాయి గణేష్ కాలనీ వాసులతోపాటు కార్పొరేషన్ ప్రజలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీ అధ్యక్షులు చంద్రమౌళి, రాములు ,భీష్మచారి, బొబ్బిలి యాదగిరి ముదిరాజ్, దంతూరి శివకుమార్ గౌడ్, భాస్కర్ , భక్తులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి

# కోసం పాటుపడుతున్న కేంద్ర ప్రభుత్వం

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం మాదాపూర్ డివిజన్ హైటెక్ సిటీ నందు జీఎస్టిని తగ్గిస్తూ నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మోడీ చిత్రపటానికి పాలాభిషేకా కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటినుండి 5శాతం, 18శాతం రెండు రకాల జీఎస్టీలు మాత్రమే ఉండనున్నాయని, ఈ జీఎస్టీ సమావేశం మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేసే విధంగా ఉందని, ముఖ్యంగా హెల్త్, లైఫ్ ఇన్సూరెన్సుకు ఇంతకుముందు ఉన్న 18శాతం జీఎస్టిని పూర్తిగా తీసివేశారన్నారు. ఈ జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో జరిగిన సవరణ వల్ల ప్రజల జీవన విధానంలో మార్పు వచ్చి వారి ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు సాగర్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ గౌడ్, బాలు నాయక్, మహేందర్, శివ యాదవ్, నవీన్ రెడ్డి, సాయి, శీను నాయక్, కిరణ్ రెడ్డి, కురుమయ్య, సుమన్, భారతి, బాలమ్మ, రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గొల్లగూడలో ఘనంగా గణనాథుని లడ్డు వేలం 1.22 లక్షలు

**చేవెళ్ల,సెప్టెంబర్ 05 (నినాదం):** చేవెళ్ల మండల పరిధి గ్రామాల్లో గణనాథుల నిమజ్జనాలు, లడ్డూ వేలం పాటలు జోరుగా సాగాయి. గొల్లగూడ గ్రామంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గణనాథుడి మొదటి లడ్డూను గ్రామానికి చెందిన చెవుల నర్సింలు రూ.1.22 లక్షలకు కైవసం చేసుకున్నాడు. రెండో లడూన్డు పసులాది మన్మోహన్ గౌడ్, సాయి మోహన్ గౌడ్ రూ.70 వేలకు దక్కించుకోగా, ఫైల్ భాస్కర్ రూ.40 వేలకు మూడో లడ్డూను కైవసం చేసుకున్నాడు. కార్యక్రమంలో ఆశన్నల మహేష్, ముకుందం గౌడ్, నరేందర్ గౌడ్, శ్రీశైలం, చెవుల శ్రీను, దోసాడ హనుమంత, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ చెవుల శంకరయ్య, వైస్ చైర్మన్ తూర్పు కృష్ణ, మహేందర్, సత్యం, శంకర్, గురు ప్రసాద్, శ్రీశైలం, కుమార్, విజయ్, మహేందర్, శ్రీనివాస్, మహేందర్, శశివర్ధన్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# బబ్లూ సింగ్ ఆధ్వర్యంలో అన్నదానం

**మహేశ్వరం సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్):** బబ్లూ సింగ్, ఆశిష్ పండిత్ అంటూ హర్షణ్, %ఖతీంప్తుఅ% సునీల్, బాబ్జి , సాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇతర యువతీయువకులు అన్నదానంలో చురుకుగా పాల్గొన్నారు. స్నేహితులు బంధువులు సభ్యులు బబ్లూసింగ్ మాట్లాడుతూ, "వినాయకుని ఆరాధనలో భాగం గా ప్రతి ఏడాది అన్నదానాన్ని నిర్వహించడం మా అదష్టంగా భావిస్తున్నాం. సేవే మాకు ప్రధాన ధ్యేయం" అని తెలిపారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించాలని కోరారు. గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. దిని దిన అభివృద్ధి చెందాలని స్వామివారికి వేడుకున్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానికులు అసోసియేషన్ సభ్యుల సేవా కార్యక్రమాన్ని అభినందించారు.



# రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా జరపాలి : సిపిఐ నేత రామస్వామి పిలుపు

**చేవెళ్ల,సెప్టెంబర్ 05 (నినాదం):** ఈనెల 11 నుండి 17 వరకు జరగనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొజెంక్కి రామస్వామి అన్నారు. శుక్రవారం సిపిఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్లలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొజెంక్కి రామస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1946-1951 మధ్య నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగిన రైతాంగ సాయుధ



పోరాటంలో 4500 మంది రైతులు ప్రాణాలు అర్పించారని తెలిపారు. ఈ పోరాటం తెలంగాణలో రైతుల హక్కులను సాధించడంలో కీలకమైందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17న హైదరాబాదులోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో ముగింపు సభ జరుగుతుందని, పార్టీ శ్రేణులు, గ్రామ కార్యదర్శులు, ప్రజాసంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొని వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగం, సిపిఐ జిల్లా నాయకులు వడ్ల సత్యనారాయణ, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 6
సెప్టెంబర్ 2025

## వినాయక నిమజ్జనంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి దంపతులు



**నర్సంపేట, సెప్టెంబర్ 5(నినాదం) :** తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన గణపతి నిమజ్జన కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దంపతులు పాల్గొన్నారు. హన్మకొండ లోని ఎమ్మెల్యే దొంతి స్వగృహంలో ఏర్పాటు చేసిన గణనాదుడిని శుక్రవారం ఎమ్మెల్యే మాధవరెడ్డి దంపతులు పూజలు నిర్వహించిన తర్వాత వీడ్కోలు పలికారు. విగ్నేశ్వరుడిని పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే దొంతి కూతురు అనన్య రెడ్డి హన్మకొండ లోని పద్మాక్షిగుట్ట వద్ద ఉన్న చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ సందర్భం గా శాసనసభ్యులు మాదవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలు, తెలంగాణా రాష్ట్ర ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని గణనాదుని కోరుకున్నట్లు తెలిపారు.

## సకల జనులను ఏకం చేసిన నేత కోదండరాం

### -టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ షాష



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 5 (నినాదం) :** సకల జనులను ఏకం చేసిన నేత ప్రొఫెసర్ కోదండరాం అని టీజేఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎంఏ.ఖాదర్ షాష అన్నారు. తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని తన నివాసంలో టీజేఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎంఏ.ఖాదర్ షాష శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖాదర్ పాష కోదండరాం ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పౌర హక్కుల నేతగా, ప్రజల పక్షమై ప్రజా పోరాటాలు చేశారని, భుజానికి సంచి వేసుకుని జనంలోకి పోయిన జననేత కోదండరాం అని ఆయన గుర్తు చేశారు. ఆచార్యునిగా ఉస్మానియాను ఉద్యమ అడ్డగా మార్చిన ఉద్యమనేత కోదండరాం అని, తెలంగాణ నినాదాన్ని జన నినాదంగా మార్చిన నేత కోదండరాం అని ఆయన కొనియాడారు.

## డోలారోహణం వేడుకల్లో మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 5(నినాదం) :** వనపర్తి పట్టణంలోని 30వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు కావలి రాకేష్ నాయుడు మేన కోడలు నామకరణ వేడుకలు ఆర్ జి గార్డెన్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పెద్ద ముక్కుల రవి, సాయన్న, శివుడు, పాండు, కృష్ణ, మహేష్, నిరంజన్, మహేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## వయోవృద్ధులు టీఎస్ సిఎంఎంఎస్ పోర్టల్ ను సద్వినియోగం చేసుకోండి

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 5(నినాదం) :** తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో తమ పిల్లలు పట్టించుకోకుండా వదిలేస్తే అలాంటి వారికి వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం-2007 ద్వారా న్యాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ఆర్డీఓ వద్ద ట్రిబ్యునల్ కేసులు పెట్టి న్యాయం పొందవచ్చని, ఒకవేళ ఆర్డీఓ దగ్గర న్యాయం దొరకని పక్షంలో లేదా నిర్లక్ష్యానికి గురి అయిన పక్షంలో జిల్లా కలెక్టర్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆర్డీఓ వద్ద ట్రిబ్యునల్ కేసు పెట్టాలన్న, లేదా కలెక్టర్ వద్ద అప్పీల్ చేసుకోవాలనుకున్న కార్యాలయాల చుట్టు తిరగకుండా ప్రభుత్వం టీఎస్ సిఎంఎంఎస్ పోర్టల్ ను తీసుకువచ్చిందని, ఈ పోర్టల్ ను జిల్లాలోని వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దగ్గర ఉన్న ట్రిబ్యునల్ కేసులు, జిల్లా కలెక్టర్ దగ్గర ఉన్న అప్పిలేటు కేసు యొక్క వివరాలు, పెండెన్సీ ఉత్తర్వుల వివరాలను టీఎస్ సిఎంఎంఎస్ పోర్టల్ లో నిక్షిప్తం అయి ఉంటాయన్నారు. వయోవృద్ధులు తమ మెయింటెనెన్స్ కు సంబంధించిన కేసును ఆన్లైన్ పోర్టల్ లేదా మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా వయోవృద్ధులు తమ కేసులకు సంబంధించిన వివరాలను పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చని, అందువల్ల జిల్లాలోని వయోవృద్ధులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నేడు మంగంపల్లికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి రాక



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 5 (నినాదం):** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానునట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ఆయనతోపాటు జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. శనివారం ఉదయం 9:30 గంటలకు స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన పోలేమోని రాధమ్మ గృహప్రవేశానికి హాజరై ఆ దంపతులకు నూతన వస్త్రాలను అందజేయనున్నట్లు చెప్పారు. అనంతరం ఆయన పబ్లిక్ మీటింగ్ లో మాట్లాడనున్నట్లు ఆయన చెప్పారు.

## ఘనంగా గణనాథుడి శోభయాత్ర



**కోదాడ, సెప్టెంబర్ 5(నినాదం):** కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం శోభయాత్ర కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యువకుల నృత్యాలు డప్పు చప్పుళ్ళు బాణా సంచా మహిళల కోలాటాలతో వినాయక శోభయాత్ర ఊరేగింపు కోలాహలంగా మారింది. వందలాదిమంది భక్తులు శోభయాత్రలో పాల్గొని ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రెడ్డి మల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు, కమిటీ సభ్యులు ఎర్రసాని మహేష్ రెడ్డి పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, గాయం బ్రహ్మానంద రెడ్డి, పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, యర్ర సాని వెంకటరెడ్డి, పరిపూర్ణ చారి తదితరులు భక్తులు పెద్దలు పాల్గొన్నారు.







## వెళ్ళొస్తా బై బై

తొమ్మిది రోజులపాటు నవరాత్రులు జరుపుకొని భక్తజన హృదయాలను భక్తితో నింపిన బొజ్జ గణపయ్యకు జనమంత ఘనంగా వీడ్కోలు పలికారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో శుక్రవారం ఉదయం నుంచి వీధులన్నీ 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో మారు మోగాయి. భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గోదావరి, ములుగు జిల్లా ఏటూరునాగారం తదితర ప్రాంతాల్లో నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా, ఘనంగా కొనసాగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. -జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

# గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలి



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ జయా నగర్, మియాపూర్ డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్, మియాపూర్ విలేజ్, హఫీజ్ పేట్ డివిజన్ హఫీజ్ పేట్ గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద, శివాలయం వద్ద, హుడా కాలనీ సాయిబాబా ఆలయం వద్ద, చందా నగర్ వేమన కాలనీ వీకర్ సెక్షన్, కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ ఏ బ్లాక్ , లింగంపల్లి డివిజన్ పరిధిలోని సుదర్శన్ నగర్ మసీద్ బండ గ్రామంలోని క్యామ్లాట్ లేఅవుట్, వడ్డెర బస్తీలలో గణేష్ మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొని స్థానిక భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బందులకుతావు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## గణనాథుని పూజలో పాల్గొన్న రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి



**మునుగోడు సెప్టెంబర్ 5 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం, నారాయణపురం మండలం. మండలం గుజ్జ గ్రామంలో, విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన,శ్రీ వినాయక పూజ మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి. ఈ సందర్భంగా వినాయకుని ప్రత్యేక పూజలో గ్రామ ప్రజలతో కలసి పాల్గొని.. ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంటా శాంతి, సౌభాగ్యం కలగాలని, వినాయకుడిని కోరుకున్నారు. ఈ తొమ్మిది రోజులు ఘనపయని మంచిగా పూజించుకోవాలని ప్రజలకు తెలియజేశారు. అలాగే మునుగోడు నియోజకవర్గం ప్రజలను ఆ గణపయ్య చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామంలోని యువత, పెద్దలు, మహిళలు ఉత్సాహంగా వినాయక పూజలో పాల్గొనడం జరిగింది.

## ఎడమ కాలువలో ఇద్దరు వ్యక్తుల గల్లంతు

**మిర్యాలగూడ సెప్టెంబర్ 5( నినాదం):** గణేష్ నిమజ్జన కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది. వేములపల్లి మండల కేంద్రంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువలో శుక్రవారం ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. ప్రమాదంపై స్థానిక అధికారులు వివరణ ఇస్తూ శుక్రవారం రోజున మాడుగులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు గణేష్ విగ్రహాన్ని నిమజ్జన కార్యక్రమానికి వేములపల్లి మండల కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువ పరిధిలోనికి తీసుకువచ్చారని. విగ్రహాన్ని కాలువలో నిమజ్జన కార్యక్రమం ముగించుకున్న తర్వాత ఆగ మోత్కూర్ గ్రామానికి చెందిన పున్న సాంబయ్య(45)అనే వ్యక్తి కాలువలోనికి దిగి కాళ్లు కడుక్కోవడానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న గ్రామపంచాయతీ సిబ్బంది పోలీసు వారు హెచ్చరించగ అక్కడినుండి వెళ్లి పక్కనే ఉన్న మెట్ల దగ్గర దిగి కాళ్లు కడుక్కుంటూ ఉండగా కాలుజారి నీటిలో పడడం జరిగిందని,అతడు నీటిలో పడిన దానిని గమనించిన అతని కుమారుడు పున్న శివమణి(20)తండ్రిని కాపాడడానికి కోసం నీటిలో దూకగ ఇద్దరు కూడా ఒకరినొకరు అలుముకొని నీటి ప్రవాహానికి కొట్టుకు పోవడం జరిగిందని చెప్పారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ప్రమాద స్థలానికి చేరుకుని వెంటనే ఎస్డిఆర్ఎఫ్ బృందాన్ని రప్పించడం జరిగిందని వీలైనంత త్వరగా వారిని బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. నిమజ్జన కార్యక్రమ ప్రాంతంలో మొదటి రోజు నుండి అక్కడికి వచ్చినటువంటి ఈతగాళ్ల విషయంలో స్థానిక ఎమ్మార్వో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వారు విధులకు రావడం మానివేశారని ప్రమాదం జరిగిన సమయంలో వారు ఉంటే ఇంతటి ఘోరం జరిగి ఉండేది కాదని అక్కడే ఉన్న ప్రత్యక్ష సాక్షులు చర్చించుకున్నారు. చనిపోయిన వ్యక్తికి ఒక కూతురు కూడా ఉండడంతో గత పది సంవత్సరాల క్రితం తల్లి చనిపోవడం,ఇప్పుడు తండ్రి మరియు అన్న ఇద్దరు మరణించడంతో అనాథ అయిన ఆ చిన్న పాపను చూసి మోత్కూర్ గ్రామంలోని ప్రజలు దుక్కోదృతులు అయితున్నారు.

## బురద మయంగా నిమజ్జన స్థల ప్రాంగణం

### -అరకొరగా విద్యుత్తు లైట్లు ఏర్పాటు

### -ఇబ్బంది పడుతున్న భక్తులు

**కోదాడ, సెప్టెంబర్ 5(నినాదం):** కోదాడ పెద్ద చెరువులో ఏర్పాటుచేసిన నిమజ్జన కార్యక్రమం స్థల ప్రాంగణం సరైన వసతులు లేకపోవడంతో నిమజ్జన కార్యక్రమానికి వస్తున్న భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రాంగణం మొత్తం బురద మయంగా ఉండడంతో భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. బురదగా ఉండడంతో విగ్రహాలను దించే క్రెను కూడా దిగబడుతుంది. కనీసదుపాయాలను ఏర్పాటు చేయలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విగ్రహాలను నిమర్జనం తక్కువ లోతులనే చేస్తుండడంతో భక్తులు కనీసం లోతులో విగ్రహాలను వదలక పోతే ఎలా మునుగుతాయంటూ ప్రశ్నిస్తున్నారు... స్థల



ప్రాంగణంలో విద్యుత్తు లైట్లు కూడా అరకొరగా ఏర్పాటు చేసారు.... కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని తెలుస్తుంది. నిమజ్జన స్థల ప్రాంగణాన్ని పోలీసులు పూర్తిస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.

# వెళ్లి రావయ్యా... బొజ్జ గణపయ్య...





**జమ్మికుంట, సెప్టెంబర్ 5 (నినాదం):** గణపతి బప్పా మోరియా... గణపతి బప్పా మోరియా అంటూ వందలాదిమంది భక్తుల నామస్మరణ మధ్య జమ్మికుంట పట్టణం మారుమోగిపోయింది. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులపాటు వివిధ రకాల పూజలు అందుకున్న గణనాధుని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి నిమజ్జనం ప్రక్రియను శుక్రవారం ప్రారంభించారు. బొజ్జ గణపయ్యను సర్వాంగ సుందరంగా అలంకరించి ట్రాక్టర్ల పై ఊరేగింపు నిర్వహిస్తూ డప్పు చప్పుళ్ళు మేళతాళాల మధ్యన పట్టణ పురవీధుల గుండా ఊరేగిస్తూ నృత్యాలు చేశారు. జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు వద్ద బొజ్జ గణపయ్య విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు పెద్ద మొత్తంలో మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ ఆధ్వర్యంలో భారీ క్రేన్లను ఏర్పాటు చేశారు. ఏ విధంగా చెరువు కట్టపై విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు భారీ గేట్లను ఏర్పాటు చేసి చిన్నారులు ముందుకు వెళ్లకుండా పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన



చర్యలను చేపట్టారు. అదేవిధంగా అత్యవసరమైన సేవలను అందించేందుకు ప్రభుత్వ వైద్య శిబిరం సైతం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు. జమ్మికుంట పట్టణంలోని మేదరివాడ, మోత్కులగూడెం ,అంబేద్కర్ కాలనీ, శాలవాడ, గణేష్ నగర్, ఎంప్లాయిస్ కాలనీ, కృష్ణ కాలనీ, దుర్గా కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీ తోపాటు పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన భారీ వినాయకులను పెద్దపెద్ద క్రేన్లతో నిమజ్జనం చేశారు. అదేవిధంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాధులతోపాటు ధర్మారం రామన్నపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన గణనాధులను సాయంత్రం ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు నిర్వహిస్తూ చెరువులలో నిమజ్జనం ప్రక్రియను పూర్తి చేశారు. నిమజ్జన ప్రక్రియను వివిధ శాఖల అధికారులు ప్రత్యక్షంగా పాల్గొని పర్యవేక్షించారు. నాయిని చెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ జమ్మికుంట పట్టణ సిఐ తహసిల్దార్ కలిసి కొబ్బరికాయ కొట్టి నిమజ్జన కార్యక్రమాన్ని శుక్రవారం మధ్యాహ్నం నుండి ప్రారంభించారు.

## భూపాలపల్లిలో మర్డర్

# నిన్న కిడ్నాప్.. నేడు హత్య





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లిలో మరో మర్డర్ కలకలం రేపింది. భూపాలపల్లిలో గురువారం కిడ్నాప్‌కు గురైన యువకుడిని ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో చంపేసి డెడ్ బాడీని కాలపెట్టారు. వివరాల్లోకి వెళితే భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌కు చెందిన మహమ్మద్ బాసిత్ (20) దారుణ హత్యకు గురయ్యాడు. బాసిత్ గురువారం తన మిత్రుడితో కలిసి బైకుపై కోర్టు నుండి ఇంటికి వస్తున్న క్రమంలో కొంత మంది కలిసి కిడ్నాప్ చేసినట్లు మృతుడి తల్లి సబియ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కిడ్నాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా హత్యకు గురైనట్లు తెలిసింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని డెడ్ బాడీని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియ రాలేదు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

### -మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



**మునుగోడు సెప్టెంబర్ 5 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం. చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన, యువజన కాంగ్రెస్ నాయకులు ఐతరాజు శివ నూతనంగా ఏర్పాటు చేసిన మద్రాస్ తాటి బెల్లం టి షాపు ను ప్రారంభించిన, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ, యువత స్వయం శక్తితో ఎదగాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, ధర్మోజి గూడెం గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జి కొయ్యడ సైదులు గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ ,మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య దగ్గర అన్న దాతగా నిలిచిన మాజీ ఎంపీపీ



**మునుగోడు సెప్టెంబర్ 5 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం. మర్రిగూడ మండలం,శివన్నగూడెం గ్రామంలో, శ్రీ వినాయక ఉద్యోగ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో. ఇందిరా నగర్ కాలనీలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో, మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్ గణపయ్య మండపంలో , ఘనంగా పూజలు నిర్వహించి, అన్నదానం దాతగా నిలిచారు. ఈ సందర్భంగా అనంత రాజుగౌడ్ మాట్లాడుతూ,వినాయకుడి పండుగ చిన్నారులకు, యువతకు, పెద్దలకు, భక్తులకు ఎంతో ఆనందాన్ని, ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తుందని అన్నారు. అంతే కాకుండా ధైర్యాన్ని, భక్తి మార్గాన్ని చూపిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, శివన్నగూడెం మాజీ సర్పంచ్ సబితా యాదగిరి రెడ్డి, సిద్దగోని వెంకటేష్ గౌడ్, కొంపెల్లి నాగరాజ్, ఉత్సవ కమిటీ సభ్యులు,ప్రజలు, భక్తులు భారీగా పాల్గొని అన్నదానాన్ని విజయవంతం చేశారు.

## శ్రీనగర్ కాలనీలో అన్నదానం



**ఖమ్మం, సెప్టెంబర్ 05(నినాదం ):** శ్రీనగర్ కాలనీ13 డివిజన్లో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఖమ్మం నగర పరిధిలోని శ్రీనగర్ కాలనీలో గణేష్ నవరాత్రిలు సందర్భంగా కుంకుమ పూజ కార్య క్రమం నిర్వహించారు. అనంతరం భక్తు లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 6
సెప్టెంబర్ 2025

## చౌహాన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**మహేశ్వరం సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్):**
చెవ్వాన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దు ర్గామాత ఆలయం వద్ద గణపతి మండపంలో సభావత్ దేనా నాయక్ పూజారి ఆధ్వ ర్యంలో బొజ్జ గణపతికి ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు భక్తులు అభి మానులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



**వికారాబాద్, సెప్టెంబర్ 5(నినాదం ):**
వికారాబాద్ మండలంలోని లబ్ధిదా రులకు మంజూరైన 16 కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను, 40 సీఎం ఆర్ఎఫ్ చెక్కులను స్పీకర్ ప్రసాద్ కుమార్ శుక్రవారం పంపిణి చేశారు. వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన 38 చెక్కులను కూడ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సర్వజ్ఞా స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 5(నినాదం ):**
ఖమ్మం సర్వజ్ఞా స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలలో స్కూల్ డైరెక్ట్ కె నాగేంద్ర కుమార్ పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వల చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప తత్వవేత్త, ఆధార్ష ఉపాధ్యాయుడని కొనియాడారు. వారి సేవ, ఆలోచనలు మనకు ఎప్పటికి స్ఫూర్తి అని అన్నారు. వారి స్ఫూర్తి తో విద్యార్థులు భవిష్యత్ లో ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని, దానికి ఉపధ్యాయులు ఇచ్చే మార్గదర్శనం ఎంతో అవసరమని వారు అన్నారు. ఈ వేడుకలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి
### -ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్న ఎస్సై సాయి కిషోర్ రెడ్డి

**దమ్మపేట, సెప్టెంబర్ 5(నినాదం):**
మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సిబ్బందితో కలిసి శుక్రవారం పేకాట స్తావరం పై మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2,610 రూపాయల నగదు, మూడు మోటార్ సైకిళ్ల ను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఇంకా ఏడుగురు వ్యక్తులు పరారిలో ఉన్నారని వారి కోసం విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు.



## వాసవీ క్లబ్ వారోత్సవాలు
### -ఉత్తమ జర్నలిస్టులకు సన్మానం



**మిర్యాలగూడ సెప్టెంబర్ 5 ( నినాదం ):**
వాసవి క్లబ్ ఫౌండర్ కేసి గుప్తా జయంతి పురస్కరించుకొని వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా వాసవి క్లబ్ రీజియన్ 2 కపుల్స్ క్లబ్, డైమండ్ క్లబ్, వనితకు వందనం, వాసవాంబ యూత్ మిర్యాలగూడ, జస్టిస్ అడ్వకేట్ క్లబ్ మిర్యాలగూడల ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్తమ జర్నలిస్టులకు ఘనంగా సన్మానించారు. ఈ నెల 6 (శనివారం) రోజున జర్నలిస్ట్ డే సందర్భంగా జర్నలిస్ట్ వృత్తిలో ఉత్తమ సేవలందించిన వారి సేవలను గుర్తించి జర్నలిస్టులు రంగా శ్రీనివాస్, ఖాజా హమీదుద్దీన్, ఎండి అస్లాం, బొంగారాల మట్టయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐపీసీలు మిట్టపల్లి విజయభాస్కరరావు, విద్యాసాగర్,డిస్టిక్ ఇంచార్జ్ సామా శ్రీనివాస్, డైమండ్ క్లబ్ ప్రెసిడెంట్ పాంపాటి రామలింగయ్య, ట్రెజరర్ కొండూరు పరమేశ్వర్, కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ సోమ వెంకటేశ్వర్లు,వనిత యూత్ వాసమాంబ ప్రెసిడెంట్ సామ హర్షిణి వనిత, వందనం ప్రెసిడెంట్ మందాళపు బాలమణీ, వికేఎస్పి ప్రెసిడెంట్ గట్టు రమేష్, బాహుబలి క్లబ్ ట్రెజరర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పవిత్ర అవార్డు స్వీకరణ
### -రాష్ట్రపతి చేతుల మీదిగా అందుకున్న టీచర్





**సూర్యాపేట,సెప్టెంబర్5(నినాదం):** సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలజీ ఉపాధ్యాయురాలు మారం పవిత్ర జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన విషయం తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను దేశ వ్యాప్తంగా 44 మంది ఎంపికవగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయురాలు మారం పవిత్ర. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆమె అవార్డు స్వీకరించారు. అమెరికా వంటి పాశ్చాత్య దేశాల్లో విద్యా విధానం ఎలా ఉందో విద్యార్థులకు స్పష్టంగా అర్థమయ్యేలా చేసేందుకు 'విద్యా వారధి' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు. 'విద్యా వారధి' లో స్కూల్ పిల్లలు అమెరికాలోని విద్యార్థులతో ప్రతి అదివారం సాయంత్రం 7 గంటలకు జూమ్ ద్వారా ఇంటరాక్ట్ అవుతారు. అమెరికాలో విద్యా బోధన తీరు, పదో తరగతి, ఇంటర్మీడియట్ తర్వాత ఎటు-వంటి ప్రవేశ పరీక్షలు ఉంటాయి మొదలైన విషయాలను అక్కడి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకుంటారు. జీవశాస్త్రంలో ఆమె బోధన వినూత్నంగా ఉంటు-ందని విద్యార్థులు తెలిపారు. ప్రతి పాఠ్యాంశాన్నీ విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు- వివరిస్తారు. ప్రయో గాల్లో సాంకేతికతను వినియోగిస్తారు. విద్యార్థులు శ్రద్ధగా వినడంతో పాటు-ప్రయోగాలు చేసేందుకు ఇష్టపడుతుంటారు. 2019లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు. 2021లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు. టె-క్ మహీంద్ర సైన్స్ అండ్ -టె-క్నాలజీ విభాగం నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయ పోటీల్లో ట్రాన్స్‌ఫార్మింగ్ అవార్డు. 2023లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సారాబాయి టీ-చర్ సైంటిస్ట్ నేషనల్ అవార్డును జమ్మూ కశ్మీర్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రవిశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. 2023-24లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు పొందారు. ప్రస్తుతం 2025లో జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన మారం పవిత్ర పదో తరగతి వరకు వేములపల్లి, తడకమళ్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివారు. ఇంటర్, డిగ్రీ మిర్యాలగూడలోని ప్రైవేట్ కళాశాలలో చదివారు. చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరికి చెందిన టీ-చర్ నాతాల మన్మథరెడ్డితో ఆమెకు వివాహమైంది. భర్త ప్రోత్సాహంతో బీఈడీ, డీఈడీ పూర్తి చేసి 2008 డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. 2009లో మొదటగా ఆత్మకూర్(ఎస్) మండలం రామన్నగూడెం యూపీఎస్ లో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విధులు చేపట్టారు. 2012 నుంచి 2015 వరకు గోరెంట్ల జడ్పీహెచ్, ఆ తర్వాత గడ్డిపల్లి జడ్పీహెచ్‌లో, ప్రస్తుతం పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయునికి బెస్ట్ టీచర్ అవార్డు




**భీమదేవరపల్లి సెప్టెంబర్ 5 (నినాదం) :**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూర్ మోడల్ స్కూల్లో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న అన్వర్ పాషా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. సెప్టెంబర్ ఐదు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. తెలుగు భాషా ఉపాధ్యాయునిగా సేవలందిస్తున్న అన్వర్ పాషా కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన ఆయన ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అధ్యాపకులు ప్రశంసించారు.

## అశ్వారావుపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం




**దమ్మపేట, సెప్టెంబర్ 5(నినాదం) :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన పురస్కరించుకుని అశ్వరావుపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలానికి చెందిన ప్రముఖ ప్రైవేట్ లెక్చరర్ రాజబోయిన అరవింద్, అశ్వారావుపేట సీనియర్ మెంబెర్ యూఎస్ ప్రకాష్ రావు, దమ్మపేట సీనియర్ లయన్స్ మెంబర్, రిటైర్డ్ టీచర్ అద్దంకి లక్ష్మీనారాయణ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సీనియర్ ఉపాధ్యాయులు సదాశివ మాస్టర్ ను గౌతమి పాఠశాల ఉపాధ్యాయ దంపతులు కొఠారి చలపతిరావు లక్ష్మి దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, ఐతం వెంకటేశ్వరరావు, దూపకుంట్ల దుర్గారావు, బ్రహ్మ రావు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘన నాథులకు స్వాగతం



**జమ్మికుంట, సెప్టెంబర్ 5 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిమజ్జనానికి బయలుదేరిన గణ నాధులకు ఘన స్వాగతం పలికారు.గాంధీ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని గణపతి విగ్రహాలను మున్సిపల్ పరిధిలోని నాయిని చెరువులో నిమజ్జనం చేయడానికి ఈ దారి గుండా వెళ్లడం జరుగుతుంది. వినాయకుల విగ్రహాలు చౌరస్తాకు చేరుకోగానే విశ్వహిందూ పరిషత్ సభ్యులు వినాయకుడికి కొబ్బరికాయ కొట్టి సాగనంపారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ, గణపతి నవరాత్రి ఉత్సవాలను ఎంతో భక్తి శ్రద్ధలతో పట్టణవాసులు నిర్వహించడం జరిగిందని తొమ్మిది రోజులపాటు పవిత్రంగా పూజలు చేసిన గణనాథునికి అంతే పవిత్రంగా నిమజ్జనం చేయాలని వారికి సూచిస్తూ స్వామివారికి కొబ్బరికాయ కొట్టి ప్రసాదం అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా బొజ్జ గణపయ్యకు నిమజ్జనం



**మహేశ్వరం సెప్టెంబర్ 5 (నినాదం ):**
మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో నెలకొల్పబడిన బొజ్జ గణపయ్య నవరాత్రులు ఘనంగా అభాగ్యుల మధ్య పూజలు జరుపుకుని, నవరాత్రోత్సవాలు ముగించుకుని తల్లి గంగమ్మ ఒడికి చేరుకోవడం జరిగింది. గణనాథుని నిమర్జన కార్యక్రమంలో ఆశ్రమవాసులు ఉట్టి కొట్టి, డాన్సులు చేస్తూ రంగులు చల్లుతూ అందరు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆశ్రమంలో గణేష్ నిమర్జనం ఎంతో కన్నుల పండువగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి కుటుంబసభ్యులు, ఆశ్రమ సిబ్బంది, ఆశ్రమవాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గట్టు గిరి మాట్లాడుతూ ఆశ్రమవాసులు అందరు త్వరగా కోలుకుని వారి వారి కుటుంబసభ్యులకు చేరుకోవాలని,మళ్ళి వచ్చే వినాయక చవితి వరకు ఎలాంటి ఇబ్బందులు, బాధలు కలగకుండా అందరు సంతోషంగా ఉండాలని,గణపయ్య దీవెనలతో అనాధల కోసం నిర్మిస్తున్న నూతన శాశ్వత భవన నిర్మాణం త్వరగా పూర్తి అవ్వాలని తెలియజేయడం జరిగింది.

# గణేశ్ నిమజ్జనంలో అపశృతి

**మెదక్, సెప్టెంబర్ 5(నినాదం):** జిల్లాలో విషాదం చోటు-చేసుకుంది.. జిల్లాలోని హవేలీ ఘనపూర్ తొగిటలో గణేష్ నిమజ్జనానికి వెళ్లిన యువకుడు కుంటలో శవమై తేలాడు. శుక్రవారంజరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. తొగిట గ్రామానికి చెందిన 17 ఏళ్ళ సుధాకర్ అనే యువకుడు శుక్రవారం సాయంత్రం రామస్వామి కుంటలో గణేష్ నిమజ్జనానికి వెళ్ళాడు. నిమజ్జనం అనంతరం కనిపించకుండా పోయాడు. సుధాకర్ కనిపించకుండా పోవడంతో పోలీసులకు సమాచారం అందించారు గణేష్ మండపం నిర్వాహకులు. నిర్వాహకుల సమాచారంలో గాలింపు చేపట్టిన పోలీసులు రామస్వామి కుంటలో సుధాకర్ మృతదేహాన్ని గుర్తించారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు హవేలీ ఘనపూర్ పోలీసులు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు. సుధాకర్ మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గణేష్ నిమజ్జనానికి సందడిగా వెళ్లిన కొడుకు తిరిగిరాని లోకాలకు చేరడంతో తీవ్ర దుఃఖంలో మునిగి పోయారు తల్లిదండ్రులు. సుధాకర్ ప్రమాదవశాత్తు కుంటలో పడిపోయాడా లేక ఆత్మహత్య చేసుకునేందుకే కుంటలో దూకాడా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## ఖేల్ ఇండియా పోటీలు నిర్వహించాలి: వాకాటి శ్రీహరి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5(నినాదం):** తెలంగాణలో 'ఖేలో ఇండియా గేమ్స్' నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయను కోరినట్లు- మంత్రి వాకాటి శ్రీహరి తెలిపారు. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలని కోరినట్లు- చెప్పారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్‌కి ఆర్థికంగా సహాయం చేయాలని, క్రీడా ప్రాంగణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలతోపాటు- ఆర్థిక సహకారం కూడా అందించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు-పేర్కొన్నారు. త్వరలో మూడు రోజుల పాటు- తెలంగాణలో పర్యటిస్తామని కేంద్ర మంత్రి చెప్పినట్లు- మంత్రి వాకాటి తెలిపారు.

## ఎగువనుంచి ఆగిన వరదనీరు
### -శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు మూసివేత



**నిజామాబాద్,సెప్టెంబర్5(నినాదం):** నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు శుక్రవారం మూసివేసినట్లు- ప్రాజెక్టు ఎస్‌ఇ జగదీశ్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు ఎగువ నుంచి 70,188 వేల క్యూసెక్కుల వరద రావడంతో 9 గేట్ల ద్వారా 24 వేల 950 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలామని తెలిపారు. ఉదయం 11 గంటలకు గేట్లను మూసివేసి మిగతా కాలువల ద్వారా నీటి సరఫరా కొనసాగించామని అన్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1,091.00 అడుగులు, 80.50 టిఎంసిలు కాగా శుక్రవారం సాయంత్రానికి 1,090.10 అడుగులు 77.289 టిఎంసిల నీరు నిల్వ ఉందని ఎఇఇ అక్తర్ తెలిపారు. వరద కెనాల్‌కు 18 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు- డిఇ గణేశ్ తెలిపారు. కాకతీయ కాలువకు 4,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ రెండు కెనాల్స్ ద్వారా నీటిని విడుదల చేయడంతో జలవిద్యుత్ కేంద్రంలోని 4 టర్బయిన్ల ద్వారా 36.45 మెగావాట్ల కరెంటు- ఉత్పత్తి చేశామని విద్యుత్ ఉత్పత్తి ఉపకేంద్రం డిఇ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 19.5486 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అయిందని తెలిపారు. తాగునీటి అవసరాలకు మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 666 క్యూసెక్కుల నీరు విడుదలవుతోందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

## నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు
### -రైతులు నిరసన తెలిపితే వేధింపులా
### -మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్5(నినాదం):** ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా...? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. అబద్ధపు హామీలు, గారడీ గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన పాపానికి తమ చెప్పుతో తామే కొట్టుకునే దుస్థితి వచ్చిందని ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ తన గోసను వెల్లగక్కితే అక్రమ కేసుల పేరిట వేధిస్తారా..? అని ప్రశ్నించారు. యూరియా దొరకక కళ్లముందే పంట ఎండిపోవడంతో ఆక్రోశంలో మాట్లాడిన రైతుపై కక్షగట్టి అర్ధరాత్రి నుంచి పోలీసులను అతని ఇంటిపైకి పంపించి రైతు లక్ష్మణ్‌ను అతని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తారా..? దేశానికే అన్నం పెట్టే రైతుపై ఈ రకంగా అక్రమంగా కేసు బనాయించడం దుర్మార్గమైన చర్యే కాదు.. సీఎం దిగజారుడుతనానికి కూడా నిదర్శనం. ఇందిరమ్మ రాజ్యంలో బస్తా యూరియాకు దిక్కులేక అల్లాడుతున్న అన్నదాతలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా... రాజ్యాంగాన్ని పట్టు-కుని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలె అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పదేళ్లపాటు-ఎన్నడూ లేని యూరియా సంక్షోభాన్ని తన చేతకానితనంతో సృష్టించిన రేవంత్‌పై కోపాగ్నితో రగిలిపోతున్న లక్షలాది రైతులపై కేసులు పెట్టే దమ్ము ఈ సర్కారుకు ఉందా..? పల్లెపల్లెనా ఈ సర్కారుపై దుమ్మెత్తిపోస్తున్న రైతులందరిని అరెస్టు చేయడానికి ఈ పోలీసులు సరిపోరు. ఈ రాష్ట్రంలో ఉన్న జైళ్లు కూడా సరిపోవు. కడుపు కాలిన తెలంగాణ రైతులతో పెట్టు-కుంటే ఏం జరుగుతుందో రేవంత్ రెడ్డి, తన పాత గురువును అడిగి తెలుసుకుంటే మంచిది. ఇకనైనా ఈ అక్రమ కేసులు బనాయించి అమాయక రైతు లక్ష్మణ్‌ను వేధించడం మానుకోకపోతే, అతనికి రక్షణ కవచంగా బీఆర్ఎస్ ఉంటది.